## TBI మినహాయింపు

మెడికైడ్ హోమ్ మరియు కమ్యూనిటీ-బేస్డ్ సర్వీసెస్ (HCBS) మినహాయింపులతో సర్వీసులు అందించబడతాయి. మినహాయింపులు మెడికైడ్‌ను నర్సింగ్ సౌకర్యం వంటి ఇన్స్టిట్యూట్ సెట్టింగ్ లో కాకుండా మీ కమ్యూనిటీలోని సర్వీసులకు చెల్లించడానికి అవకాశం కలిగిస్తాయి. **TBI మినహాయింపు సర్వీసులను అందుకోవడానికి కావలసిన అన్ని అర్హతలు మీకు ఉండాలి.**

TBI మినహాయింపు 18 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పెద్దవారికి, ట్రామాటిక్ బ్రెయిన్ ఇంజురీతో బాధపడుతున్న వారికి అందుబాటులో ఉంటుంది. ఇది మీ అవసరాలకు సంబంధించిన కమ్యూనిటీలో సర్వీసులను అందిస్తుంది.

ఈ కింది సర్వీసులు అందుబాటులో ఉండవచ్చు:

- వయోజనుల కోసం పగటి ఆరోగ్య సేవలు
- సహాయక సాంకేతిక పరిజ్ఞానం
- సంరక్షకుల శిక్షణ
- ఇంటి పనుల సహాయం
- సమాజ సంబంధాలు
- డు వ్యక్తి
- గృహ మార్పులు
- ఇంటికి భోజనం పంపిణీ సేవ
- వైద్యేతర రవాణా సేవలు
- క్షిగత సంరక్షణ
- వ్యక్తిగత అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థ (PERS)
- తాత్కాలిక సంరక్షణ (సంరక్షకులకు విరామం)
- మద్దతుతో ఉపాధి – నిరంతర అనుసరణ
- మద్దతుతో ఉపాధి – వ్యక్తిగతంగా
- మద్దతుతో నివాస జీవనం
- వాహన మార్పులు

ఏ సర్వీసులను అందుకోవడానికి మీకు అర్హత ఉన్నదో తెలుసుకోవడానికి మీరు మీ SCతో కలిసి పని చేస్తారు. *అర్హులుగా నిర్ధారించబడి, ప్లాన్ చేసుకున్న తర్వాత మాత్రమే సర్వీసులు అందుబాటులో ఉంటాయి. సర్వీసులను పాత తేదీలకు మార్చలేరు.*

## ఈరోజే అప్లై చేసుకోండి!

అర్హతను నిర్ణయించడానికి మీరు అప్లై చేసుకోవాలి. మీ అప్లికేషన్ అందిన తర్వాత, మీరు తగిన అర్హత పాయింట్లను చేరుకున్నారో లేదో మేము నిర్ణయిస్తాము.

### ఆన్‌లైన్‌లో iServe తో అప్లై చేసుకోండి

### మెడికైడ్ కోసం మరియు/లేదా మినహాయింపు కోసం

https://iserve.nebraska.gov/

**పేపర్:** అప్లికేషన్ మీకు మెయిల్ చేయడానికి, (877) 667-6266 కు కాల్ చేయండి.

పూర్తి చేసి, ప్రింట్ చేసి, సంతకం చేసి,
ఈ అడ్రస్ కు మెయిల్ చేయండి:
DDD ఎలిజిబిలిటీ
పి. ఓ. బాక్స్ 98947
లింకన్ NE 68509-8947

లేదా స్కాన్ చేసి ఇమెయిల్ చేయండి:
dhhs.hcbswaiverapp@nebraska.gov

*మీరు ఏదైనా DHHS ఆఫీస్ కు వెళ్ళి సహాయం కోరవచ్చు.*

## DHHS ను సంప్రదించండి

(877) 667-6266

TBI అప్లికేషన్ మరియు అర్హత:

dhhs.hcbswaiverapp@nebraska.gov

నెబ్రాస్కా స్టేట్ ఆఫీస్ బిల్డింగ్
301 సెంటెన్నియల్ మాల్ సౌత్
పి. ఓ. బాక్స్ 98947
లింకన్, NE 68509-8947

# ట్రామాటిక్ బ్రెయిన్ ఇంజురీ (TBI) మినహాయింపు

# అర్హత

NEBRASKA
Good Life. Great Mission.
DEPT. OF HEALTH AND HUMAN SERVICES

*"ఆనందమయ జీవనానికి ప్రజలకు అందించే చక్కని సహాయం"*

మే 2025

## TBI మినహాయింపు అర్హత

TBI మినహాయింపుపై సర్వీసులను అందుకోవడానికి, అన్ని అంశాలలో మీకు అర్హత ఉండాలి:

**1. నెబ్రాస్కా మెడికైడ్‌కు అర్హతను ఉండి, అందుకోండి మరియు నిర్వహించండి.**

- యునైటెడ్ స్టేట్స్ పౌరుడిగా లేదా ఫెడరల్ ఇమ్మిగ్రేషన్ అండ్ నేషనాలిటీ యాక్ట్ కింద అర్హత ఉన్న విదేశీయుడిగా ఉండి, యునైటెడ్ స్టేట్స్‌లో చట్టబద్ధమైన ఉనికిలో ఉండాలి.
- నెబ్రాస్కా రాష్ట్ర నివాసిగా ఉండాలి.
- **ఇంకా మెడికైడ్ కోసం అప్లై చేసి ఉండక పోతే, ఇప్పుడే చేయండి.** *మీరు iServe లో అప్లై చేసుకున్నప్పుడు, మినహాయింపు పొందిన సమయంలోనే మీరు మెడికైడ్ కోసం కూడా అప్లై చేసుకోవచ్చు.*

**2. 18 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉండాలి.**

**3. సోషల్ సెక్యూరిటి వైకల్యంతో ఉన్న వారై ఉండాలి.**

- *వైకల్య నిర్ధారణ విభాగాన్ని చూడండి.*

**4. ట్రామాటిక్ బ్రెయిన్ ఇంజురీ (TBI) నిర్ధారణ చేయించుకోండి.**

- DHHS ఈ సమాచారాన్ని రోగ నిర్ధారణ చేసే డాక్టర్ నుండి పొందవలసి ఉంటుంది.
- *ట్రామాటిక్ బ్రెయిన్ ఇంజురీ విభాగపు వివరణను చూడండి.*

**5. నర్సింగ్ ఫెసిలిటీ (NF) లో ఉండడానికి సంరక్షణ స్థాయిలో ఉండాలి.**

- 471 NAC 12 లో వివరించిన విధంగా నర్సింగ్ సౌకర్యం సంరక్షణ స్థాయిని తెలుసుకోండి.
    - దీనిని నిర్ణయించడానికి DHHS ఒక అంచనాను పూర్తి చేస్తుంది. ఈ అంచనాను సెటప్ చేయడానికి మీకు కాల్ వస్తుంది
    - *మా అంచనా బ్రోచర్‌లో LOC గురించి తెలుసుకోవడానికి కుడి వైపున ఉన్న QR కోడ్‌ను స్కాన్ చేయండి.*
- ఇన్స్టిట్యూట్ సెట్టింగ్ లో ఉండే బదులు మినహాయింపు సర్వీసులను అందుకోవడానికి ఎంచుకోండి.
- జీవితాంతం ఉండేలా ప్రత్యేక సపోర్ట్ మరియు సహాయం.

## వైకల్య నిర్ధారణ

TBI మినహాయింపు సర్వీసులను అందుకుంటున్న వ్యక్తులు వారు అర్హులైన ఏవైనా ఫెడరల్ మరియు స్టేట్ ప్రయోజనాల కోసం అప్లై చేసుకుని అంగీకరించి ఆ ప్రయోజనాలను సాధ్యమైనంతవరకు ఉపయోగించుకోవాలి. ఇందులో సోషల్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్ (SSA) నుండి వచ్చే ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఒక వ్యక్తికి వైకల్యం ఉందని నిర్ధారించిన తర్వాత SSA నెలవారీ చెల్లింపులను అందించవచ్చు. ఇది నెబ్రాస్కా మెడికైడ్ ఉపయోగించే వైకల్య నిర్ధారణ.

- మీకు సోషల్ సెక్యూరిటీ నుండి వైకల్య నిర్ధారణ వచ్చినప్పుడు, DHHS ఆ నిర్ణయాన్ని అంగీకరిస్తుంది.
- మీకు వైకల్యం ఉందని సోషల్ సెక్యూరిటీ నిర్ధారించనప్పుడు, DHHS ఒక స్టేట్ రివ్యూ టీమ్, (SRT) తో ఉంటుంది, వారు వైకల్యాన్ని నిర్ధారించడానికి అదే SSA అవసరాలను ఉపయోగిస్తారు.

## ట్రామాటిక్ బ్రెయిన్ ఇంజురీ (TBI) ను వివరించడం

TBI మినహాయింపు పొందడానికి మీకు ట్రామాటిక్ బ్రెయిన్ ఇంజురీ (TBI) నిర్ధారణ ఉండాలి.

ట్రామాటిక్ బ్రెయిన్ ఇంజురీ (TBI):

- ఎక్స్టర్నల్ మెకానికల్ ఫోర్స్ వలన మెదడు బలహీన పడని, పుట్టుకతో కలగని ఇబ్బందులు,
- ఆలోచన, శారీరక మరియు మానసిక సామాజిక విధుల శాశ్వత లేదా తాత్కాలిక బలహీనతలకు దారితీయవచ్చు; మరియు
- రోగ నిర్ధారణ సమయంలో స్పృహ తగ్గిన లేదా మారిన స్థితితో ఉండటం.

*మీ రోగ నిర్ధారణ చేసిన డాక్టర్ నుండి డాక్యుమెంట్ ఉన్నట్లయితే, దానిని మీ అప్లికేషన్ తో పాటు అందించవచ్చు, లేకపోతే దానిని అడగవచ్చు.*

స్ట్రోక్స్, కణితులు లేదా ఇతర బాధాకరమైన కారణాల వలన కలిగే బ్రెయిన్ ఇంజురీకి TBI మినహాయింపు వర్తించదు. బర్త్ ట్రామా వలన వచ్చే లేదా కలిగే బ్రాయిన్ ట్రామా కు TBI అనే పదం వర్తించదు.

**మా TBI అర్హత వీడియో చూడండి**

**వీడియో 2026 లో వస్తుందని అనుకుంటు న్నారు.**

## సర్వీస్ కోఆర్డినేషన్

మీ సర్వీసులను కోఆర్డినేట్ చేసుకోవడానికి మరియు పర్యవేక్షించడానికి మీకు సహాయం చేయడానికి ఒక సర్వీస్ కోఆర్డినేటర్ (SC) ఉంటారు, ఇందులో మీ పర్సన్ సెంటర్డ్ ప్లాన్ ను రాయడం కూడా ఉంటుంది.

మీకు TBI మినహాయింపు ఉన్నప్పుడు, మీ SC ను ఎవరు అందించాలో మీరు ఎంచుకుంటారు:

- ఏరియా ఏజెన్సీస్ ఆన్ ఏజింగ్ (AAA) లేదా
- లీగ్ ఆఫ్ హ్యూమన్ డిగ్నిటీ (LHD).

*మీ నర్సింగ్ ఫెసిలిటీ స్థాయి సంరక్షణ నిర్ణయించిన తర్వాత మీరు ఎంచుకున్న SC ఆఫీస్ సంప్రదింపు సమాచారం మీకు ఇవ్వబడుతుంది.*

**మా అసెస్‌మెంట్ బ్రోచర్‌లో LOC గురించి తెలుసుకోండి**